# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 247
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
జూలై 02, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## ఉగ్రా మాతగా అమ్మవారు

- ఏడో రోజుకు చేరిన శాకంబరి ఉత్సవాలు
- పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు

8లో..



- ఉమ్మడి వరంగల్ జిల్లాలో పది రోజుల్లో ఐదుగురు మృతి
- ఇందులో గుండెపోటు మరణాలే అధికం
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- పట్టించుకోని ప్రభుత్వాలు, చేతులెత్తేసిన యూనియన్లు






వివరాలు2లో..

# భరోసాలేని బతుకులు

## గాలిలో దీపాలుగా మారిన జర్నలిస్టుల జీవితాలు


వార్తల సేకరణలో నిత్యం బిజీ బిజీగా గడిపే జర్నలిస్టులు ఇటీవలి కాలంలో ఆకాల మృతి చెందడం ఉమ్మడి వరంగల్ జిల్లా పాత్రికేయ రంగంలో ప్రకంపణలు సృష్టిస్తోంది. గడిచిన పది రోజుల్లో ఐదుగురు జర్నలిస్టులు మృతి చెందగా నలుగురు గుండె పోటుతోనే తుది శ్వాస విడిచారు. ఇందులో 40 సంవత్సరాలు కూడా నిండనివారే అధికంగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు వృత్తి పరంగా ఒత్తిడి, మరోవైపు ఆర్థిక ఇబ్బందులు జర్నలిస్టులకు ఊపిరి సలపనివ్వడం లేదు. నిత్యం టెన్షన్ తో జీవితాన్ని అనుభవిస్తున్న జర్నలిస్టులు కూర్చున్న వారు కూర్చున్నట్లే మృత్యు ఒడిలోకి చేరడం ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టిస్తోంది. మృతి చెందిన తర్వాత దుకాణాల్లో పని చేస్తున్న కార్మికులకు దొరికిన భరోసా కూడా జర్నలిస్టుల కుటుంబాలకు లేకపోవడంతో వారు రోడ్డున పడుతున్నారు. అధికారం లేనప్పుడు జర్నలిస్టులకు అండగా ఉంటామంటూ హామీలిచ్చి వారితో వార్తలు రాయించుకొని తీరా అధికారంలోకి రాగానే వారిని పావులుగా వాడుకుంటున్నారు తప్ప వారి సంక్షేమానికి పాటుపడిన వారే లేకపోవడం శోచనీయం. దీంతో ఆదాయ మార్గాలు లేక కుటుంబపోషన భారంగా మారుతోంది. ఆర్థిక భరోసా కోల్పోతున్న జర్నలిస్టులు ఒత్తిడికి గుర్రై పిట్టల్లా రాలిపోతున్నారు. – వరంగల్ వాయిస్ ప్రతినిధి

## నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు

- మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాగరాజు



8లో..



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన గంట

### శాలువాకప్పి సన్మానం

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన నారపరాజు రామచందర్ రావుని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి ఫలితం తప్పక దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. వరంగల్ జిల్లాలో పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. – వరంగల్ వాయిస్, వరంగల్

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GREATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, జూలై 02, 2025

# భరోసాలేని బతుకులు







- గాలిలో దీపాలుగా మారిన జర్నలిస్టుల బతుకులు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో పది రోజుల్లో ఐదురుగు మృతి
- ఇందులో గుండెపోటు మరణాలే అధికం
- రోడ్డున పడుతున్న కుటుంబాలు పట్టించుకోని ప్రభుత్వాలు, చేతులెత్తేసిన యూనియన్లు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో జర్నలిస్టుల బతుకులు గాలిలో దీపాలుగా మారాయి. గత పది రోజుల్లోనే ఐదురుగు జర్నలిస్టులు వివిధ కారణాలతో మృత్యవాతపడడం ఆందోళన కలిగిస్తోంది. ఇందులో అత్యధిక మరణాలు గుండెపోటుతో సంభవించినవి కావడం గమనార్హం. ఫ్యాషన్ గా ఈ రంగంలోకి అడుగుపెడితే బతుకుదెరువే భారంగా మారడంతో జర్నలిస్టులు జీర్ణించుకోలేకపోతున్నారు. నిత్యం పని ఒత్తిడితో సతమతమవుతున్న జర్నలిస్టులకు ఇంటి సమస్యలు తోడవడంతో చిన్న వయసులోనే గుండెపోటుకు గురై తుది శ్వాస విడుస్తున్నారు. కూర్చున్నవారు కూర్చున్నట్లే మృత్యు ఒడికి చేరుతున్నారు. కనీసం కార్మిక చట్టాలు కూడా వీరికి వర్తించకపోవడంతో ఆయా జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అధికారంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ వారు జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నాయేతప్ప వారి సంక్షేమానికి మాత్రం పాటుపడడంలేదు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ వచ్చినప్పుడు రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జర్నలిస్టులకు ఇండ్లు కట్టించడంతోపాటు అందులో ఒక పార్క్, పీహెచ్ సీ, మల్టీఫ్లెక్స్ ఏర్పాటు చేయిస్తానంటూ హామీ ఇచ్చి పదేళ్లు గడిచినా పట్టించుకున్న పాపాన పోలేదు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామంటూ ప్రకటణలు చేయడం తప్ప ఆ దిశగా అడుగులు వేయడం లేదు. దీంతో ఆర్థిక భరోసా కోల్పోతున్న జర్నలిస్టులు ఒత్తిడికి గురై పిట్టల్లా రాలిపోతున్నారు.

## ఐదుగురు మృతి..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పది రోజుల్లో ఐదుగురు జర్నలిస్టులు హఠాన్మరణం చెందగా ఇందులో నలుగురు గుండె పోటుతోనే మృతి చెందడం జిల్లా వాసులను కలచివేస్తోంది. వరంగల్ స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న జీడిపల్లి దత్తురెడ్డి (37) జూన్ 24వ తేదీ సోమవారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని మద్దెల చెరువు గ్రామానికి చెందిన దత్తురెడ్డికి భార్య, ఆరు సంవత్సరాల కుమారుడు ఆన్నారు. అదే విధంగా సీనియర్ జర్నలిస్ట్, దిహాన్స్ ఇండియా దినపత్రిక వరంగల్ బ్యూరో ఆడెపు మహేందర్ తీవ్ర అనారోగ్య సమస్యలతో జూన్ 27న ప్రైవేట్ అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎన్టీవీ కెమెరామెన్ గా పనిచేస్తున్న హరిని రాంప్రసాద్ ఇటీవల ఏకశిలా పార్క్ వెనకాల ఉన్న ఒక మీడియాకు చెందిన ఆఫీసులో కూర్చున్న స్థితిలోనే గుండె పోటుతో మృతి చెందారు. అదే విధంగా కాజీపేటకు చెందిన జర్నలిస్ట్ వెంపటి శంకరయ్య గుండెపోటుతో ఇటీవల కప్పకూలి అక్కడికక్కడే మృతి చెందారు. ములుగు ప్రాంతానికి చెందిన భూక్య సునీల్ నాయక్ అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఈ లోకాన్ని విడిచిపెట్టారు. సాక్షి దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ బూసారపు వెంకన్న ఇటీవల గుండెపోటుకు గురయ్యారు. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే ములుగురోడ్డులోని అజరా ఆసుపత్రికి తరలించగా స్టంట్స్ వేశారు. ప్రస్తుతం వెంకన్న ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

## రోడ్డున పడుతున్న కుటుంబాలు..

జర్నలిజానే వృత్తిగా ఎంచుకున్న పలువురు ఇటీవల ఒకరి తర్వాత ఒకరు మృతి చెందడం జిల్లాల్లో ఆందోళన కలిగిస్తోంది. జర్నలిస్టుల మృతితో పలువరు సంతాపం ప్రకటించడం, ఆదుకుంటామంటూ హామీ ఇస్తున్నప్పటికీ ఆ ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఆర్థికంగా చితికిపోతున్నారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సంఘాలు చొరవ చూపి పిట్టల్లా రాలుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అదే విధంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరిపించేలా ఒత్తిడి తీసుకురావాలి. ప్రతి జర్నలిస్టుకు నివసించేందుకు కనీసం డబుల్ బెడ్ రూం అన్నా అందిచేందుకు కృషి చేయాలి.



సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ మృతి

- నివాళులర్పించిన పాత్రికేయులు
- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.25వేల తక్షణ సాయం

వరంగల్ వాయిస్, హనుమకొండ : హన్స్ ఇండియా ఇంగ్లీష్ పత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. గత 15 సంవత్సరాలుగా ...

... యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు పిన్నా శివకుమార్, మహేష్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు. మహేందర్ మృతికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకట రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వేణుమాధవ్, కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ ప్రగాఢ సంతాపం ...



సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డి హఠాన్మరణం

- సంతాపం ప్రకటించిన నేతలు

ఐజేయూ 143 ఆధ్వర్యంలో..

వరంగల్ వాయిస్ epaper.warangalvoice.net 24 Jun 2025 - Page 8



# 7న కేయూ స్నాతకోత్సవం

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఆహ్వానించిన వీసీ

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం 23 వ స్నాతకోత్సవాన్ని 7వ తేదీ సోమవారం యూనివర్సిటీ ఆవరణలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు కేయూ వైస్ చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి బుధవారం విశ్వవిద్యాలయ చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ జీష్ను దేవ వర్మను రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి స్నాతకోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. స్నాతకోత్సవ నిర్వహణ, సమయం, గోల్డ్ మెడల్స్ వివరాలు, పీహెచ్ డీ కి సంబందించిన గణాంకాలను గవర్నర్ కు వివరించారు. వీసీ ఆహ్వానం మేరకు చాన్సలర్ తమ సమ్మతి తెలియచేసినట్లు తెలిపారు. వైస్ చాన్సలర్ వెంట పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య పి.మల్లారెడ్డి ఉన్నారు.

# విద్యుదాఘాతంతో మూగజీవాలు మృతి

**వరంగల్ వాయిస్, ఏటూరునాగారం :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం చిట్యాల గ్రామానికి చెందిన సోడే నారాయణ, సోడే రాకేష్ లకు చెందిన మూగజీవాలు విద్యుదాఘాతంతో మృతి చెందాయి. మంగళవారం రాత్రి చిట్యాల గ్రామంలోని బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ కు చుట్టూ ఏర్పాటు చేసిన పెన్సింగ్ కు విద్యుత్ షాక్ సర్క్యూట్ అవడంతో దుక్కిటెద్దుతోపాటు ఆవుదూడ మృతి చెందినట్లు తెలిపారు. దుక్కిటెద్దు మృతిచెందడంతో బతుకుదెరువు ప్రశ్నార్థకంగా మారింది. కాగ రూ.60 వేల విలువచేసే దుక్కిటెద్దు మృతి చెందడంతో వ్యవసాయం చేసుకునేది ఎలా అంటూ కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు. అదే విధంగా దూడ విలువ రూ.20వేలు ఉంటుందన్నారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని వేడుకున్నారు.



# శ్రీవాణి కుటుంబానికి చల్లా ధర్మారెడ్డి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల:** పరకాల మండలం మల్లక్కపేట గ్రామం శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన పరకాల పట్టణానికి చెందిన ఏకు శ్రీవాణి కుటుంబాన్ని పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి బుధవారం ఉదయం పరామర్శించారు. శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీవాణిది ఆత్మహత్య కాదని, ప్రభుత్వ హత్యే అని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగకుండా పూర్తి విచారణ జరిపి, కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గురుకుల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినా ప్రభుత్వంలో చలనం లేదని ఆయన విమర్శించారు. అదే విధంగా, ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే, గురుకుల పాఠశాలను ఒకసారి సందర్శించి మిగతా పిల్లలకు మనోధైర్యం కల్పించాలని, ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు విజయపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మాజీ కౌన్సిలర్లు, పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# పాఠశాలలపై కాంగ్రెస్ ప్రభుత్వం పర్యవేక్షణ కరువు

**విద్యార్థి మృతికి కారణాలు తెలపాలి**
**బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సనత్**



**వరంగల్ వాయిస్, పరకాల** : మండలంలోని మల్లక్కపేట గురుకుల పాఠశాలలో ఓ దళిత విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర ఆవేదన కలిగించిందని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గురుకులాలను అభివృద్ధి చేసి, విద్యార్థుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న కేసీఆర్ నేడు అధికారంలో లేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. "నాడు ప్రతి విద్యార్థి ఎవరెస్ట్ శిఖరాలను అధిరోహించిన ఘనత ఉంటే, నేడు ఉరికొయ్యలు ఎక్కుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంలో కనపడుతోంది" అని సనత్ కుమార్ పటేల్ తీవ్రంగా విమర్శించారు. గురుకులంలో ఉపాధ్యాయులు విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రతీ ఉపాధ్యాయురాలు తమ వృత్తికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థలో పకడ్బందీగా ప్రణాళికలు అమలుపరిచి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థిని తల్లిదండ్రులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కూడా కోరారు. బీఆర్ఎస్ పార్టీ విద్యార్థుల పక్షాన నిలబడి, న్యాయం జరిగే వరకూ ఉద్యమాలు చేస్తుందని సనత్ కుమార్ పటేల్ హెచ్చరించారు.

# చేనేతలకు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

**చిప్ప వెంకటేశ్వర్లు నేత**



**వరంగల్ వాయిస్, కొత్తవాడ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత అన్నారు. ఈ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, కొత్తవాడలోని చేనేత కార్మికులతో కలిసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు దాసరి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిప్ప వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాసాని కరుణాకర్ నేత కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చేనేత కార్మికులకు రూ. 33 కోట్ల రూపాయల మేర రుణమాఫీ చేసిందని చిప్ప వెంకటేశ్వర్లు నేత వెల్లడించారు. గత ప్రభుత్వం కేటీఆర్ చేనేత మంత్రిగా ఉన్నప్పుడు రుణమాఫీ చేయలేదని, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సు ప్రారంభోత్సవంలో మాట ఇచ్చినా నిలబెట్టుకోలేదని ఆయన గుర్తు చేశారు. 2017 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు చేనేత కార్మికులు తీసుకున్న లక్ష రూపాయలలోపు వ్యక్తిగత రుణాలను మాఫీ చేసినందుకు, చేనేత కుటుంబాలకు పెద్దన్నలా వ్యవహరించిన ముఖ్యమంత్రికి తెలంగాణ చేనేత కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో, చేనేత కార్మికులకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తూ వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం ద్వారా ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని చిప్ప వెంకటేశ్వర్లు నేత పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులు సంబరాలు చేసుకోవాలని, అందులో చేనేత విభాగం రాష్ట్ర, జిల్లా కార్యవర్గాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంబి మురళి, ఈగ శ్రీధర్, కట్ల స్వామి, ఆడెపు చంద్రమౌళి, గుర్రం రాజమౌళి, ఆనందం వెంకటయ్య, గోంగూర నారాయణ, నాసం లావణ్య, వంగ రేఖా, కందకట్ల సరళ, జెట్టబోయిన స్వరూప పాల్గొన్నారు.

# ఒకటో వార్డులో సమస్యలు పరిష్కరించాలి

**● మాజీ కౌన్సిలర్ సంపత్ వినతి**



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమై వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల నివారణ, అంటువ్యాధుల వ్యాప్తి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వర్షపు నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వెంటనే దోమల నివారణ మందు పిచికారీ చేపట్టాలి. అలాగే, ఆయిల్ బాల్స్‌ను తయారు చేసి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో వేయడం వంటి ముందస్తు చర్యలు తీసుకోవాలి. అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటి చెత్తను క్రమం తప్పకుండా సేకరించాలి, వీధులలోని చెత్తను ట్రాక్టర్ల ద్వారా క్రమం తప్పకుండా సేకరించాలి, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలి, పూడిక తీసిన చెత్త కుప్పలను వెంటనే తొలగించాలి, మురికి కాలువల వెంట, రోడ్ల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, చికెన్ గున్యా, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల మందు పిచికారీని కొనసాగించాలి. నల్లాల ద్వారా అందిస్తున్న తాగునీటిలో బ్లీచింగ్ వేయించాలి. మురికి కాలువల వెంట, దుర్వాసన వస్తున్న ప్రదేశాలలో బ్లీచింగ్ చల్లించాలని కోరారు. వార్డులో వెలుగని వీధిలైట్లను వెంటనే సరిచేయాలి, వీధిలైట్లు వెలిగించే టైమర్లను వెంటనే రిపేర్ చేయించాలన్నారు. ప్రజల సౌకర్యార్థం పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడాలని, ప్రజలు ఆరోగ్యంగా జీవించేలా పరిశుభ్రత పాటించాలని మాజీ కౌన్సిలర్ సంపత్ కుమార్ ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులను కోరారు.

# వైద్యులు దేవునితో సమానం

**డాక్టర్లను సత్కరించిన కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని పలువురు ప్రముఖ వైద్యులను కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కాజీపేట ఏసీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ "వైద్యులు దేవునితో సమానం" అని వ్యాఖ్యానించారు. సమాజంలో వైద్యులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నిస్వార్థ సేవలతో ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యుల కృషిని ఆయన కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ డయాబెటాలజిస్ట్ డా. పాంచాల్ రాయ్, కార్డియాలజిస్ట్ డా. కూరపాటి మధు, నెఫ్రాలజిస్ట్ డా. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఎస్ఆర్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, ఎస్ఆర్ఎఫ్ అవార్డు ఇంచార్జి మోటే చిరంజీవి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్యుల సేవలను గుర్తించి, వారిని సత్కరించడం పట్ల సభికులు హర్షం వ్యక్తం చేశారు.

# విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గుడుంబా విచ్చలవిడిగా అమ్ముడవుతోందని, దీనికి బానిసలైన ప్రజలు అనారోగ్యాల బారిన పడి ప్రాణాలు సైతం కోల్పోతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎక్సైజ్ శాఖ అడపాదడపా వచ్చి పట్టుకోవడం మినహా, గుడుంబా నిర్మూలన మాత్రం జరగడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. గుడుంబా అమ్మకాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దీనికి సంబంధించిన అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యపై ఫ్రెండ్స్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు సాధు నర్సింగరావు, అధ్యక్షుడు సాధు రాజు, మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్, బరపాక నవీన్, మదాశి ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, ప్రధాన కార్యదర్శి చతల్ల గణేష్, సభ్యులు బొమ్మకంటి సాగర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. గుడుంబా వల్ల జరుగుతున్న నష్టాలను అరికట్టాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి




**వరంగల్ వాయిస్, నడికూడ :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జి.విమల పిలుపునిచ్చారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా "నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద" అనే నినాదంతో బుధవారం నాడు మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి బి. నవీన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. అలాగే, గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విమల మాట్లాడుతూ, పర్యావరణానికి మొక్కలే ఆధారమని, ఆరోగ్యవంతమైన సమాజానికి పచ్చదనం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆమె కోరారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

బుధవారం, జూలై 02, 2025

# రూ. 50 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులు

● ప్రజలకు తీరనున్న కష్టాలు

● నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** ఒకే రోజు రూ. 50 కోట్ల వ్యయంతో నిర్మించిన, నిర్మాణం కానున్న ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తప్పనున్నాయని, ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అమీనాబాద్ నుంచి దీక్షకుంట వరకు (దుబ్బతండా మీదుగా): రూ. 2.10 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం, ఎల్లయ్యగూడెం నుంచి బాపునగర్ వరకు: రూ. 2.60 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం, ఎల్లయ్యగూడెం నం. 02 కాలనీ నుంచి అవుసలి తండా వరకు: రూ. 2.90 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం, పాపయ్యపేట నుంచి అయోధ్యనగర్ వరకు రూ. 4.50 కోట్లతో బీటీ రోడ్డు పునరుద్ధరణ, అమీనాబాద్ నుంచి శంకరమ్మ తండా వరకు: రూ. 90 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం, గొల్లపల్లి నుంచి ఈర్యా తండా వరకు: రూ. 1 కోటి వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం, ఈర్యా తండా క్రాస్ రోడ్డు నుంచి బాల్యనాయక్ తండా వరకు: రూ. 1.50 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం, నెక్కొండ మండలం కేంద్రం ఆర్అండ్‌బీ బైపాస్ రోడ్డు నుంచి సాయిరెడ్డిపల్లి (పత్తిపాక మీదుగా) వరకు: రూ. 4.30 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. చెన్నారావుపేట నుంచి కేసముద్రం రోడ్డు (తిమ్మరానిపహాడ్ క్రాస్ రోడ్డు నుండి చంద్రుతండా వరకు): బీటీ రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యాయి. నెక్కొండ నుంచి సంగెం రోడ్డు (చంద్రగొండ క్రాస్ నుండి గొల్లపల్లి వరకు) రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యాయి. జల్లి నుంచి లింగగిరి రోడ్డు: రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యాయి. సూరిపెల్లి నుంచి చిన్నకొరుపోలు వరకు రూ. 2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మండల అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి, బ్లాక్ కార్యదర్శి, మాజీ ఎంపీపీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, బీసీ సెల్, మైనారిటీ సెల్, ఎస్టీ సెల్, ఎస్సీ సెల్, కిసాన్ సెల్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, రసాయనశాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎం.ప్రశాంతి, రెండు పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమం ఎంపీయూపీఎస్ క్యాతన్‌పల్లి మరియు ఎంపీపీఎస్ జనకిపురం పాఠశాలల్లో (ధర్మసాగర్ మండలం) నిర్వహించబడింది. క్యాతన్‌పల్లి పాఠశాల కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. రమేశ్, ఎన్. వెంకట్ రెడ్డి, ఇతర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జనకిపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.సమ్మిరెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ప్రశాంతి మాట్లాడుతూ "చిన్న సహాయాలు కూడా విద్యార్థుల చదువుపై గొప్ప ప్రభావం చూపుతాయి. విద్యకు తోడ్పాటు అందించడాన్ని మన సామాజిక బాధ్యతగా భావించాలి. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలి" అని పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోస్టాఫీస్ పథకాలు వినియోగించుకోవాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** గ్రామీణ ప్రాంత ప్రజలు పోస్టాఫీస్ పథకాలను వినియోగించుకోవాలని వరంగల్ పోస్టల్ నార్త్ ఇన్‌స్పెక్టర్ సైదానాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కల్లెడ గ్రామాన్ని సంపూర్ణ బీమా గ్రామంగా ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుకన్య సమృద్ధి యోజన, ఇతర పొదుపు పథకాలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన (పీఎంజేజేవై) వంటి బీమా పథకాల్లో చేరాలని ప్రజలను ప్రోత్సహించారు. గ్రామీణ ప్రజలకు జీవిత బీమా అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పథకాల గురించి ప్రజలకు అవగాహన పెంచాలని, నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌లను సైదానాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఓ నాగరాజు, పోస్టల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గోవర్ధన్ సహా ఇతర పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే జీఎస్సార్ సమీక్ష



**వరంగల్ వాయిస్, గణపురం :** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జీఎస్సార్) బుధవారం ఉదయం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈఎన్‌సీ కనకరత్నం, ఎస్ఈ చక్రవర్తి, ఈఈ వెంకటేశ్వర్లు, పలువురు డీఈలు, ఏఈలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్షలో భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనులు, పెండింగ్ పనుల పురోగతి, త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన, నాణ్యతతో పూర్తి చేయించాలని గుత్తేదారులకు సూచించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రంగాపురం – రేపాకపల్లి గ్రామాల మధ్య కొత్తగా హైలెవల్ వంతెన అవసరం ఉందని ఈఎన్‌సీకి సూచించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని ఈఈని కోరారు. వెలుతుర్లపల్లి నుండి గుర్రంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. భూపాలపల్లిలో పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంతో పాటు రేగొండలో సబ్ డివిజన్ కార్యాలయం మంజూరు చేయాలన్నారు. ఈ సమీక్షతో నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనుల వేగం పుంజుకుంటుందని ఆశిస్తున్నారు.

## 'ప్రైవేట్ స్కూల్ వద్దు.. ప్రభుత్వ బడే ముద్దు'

### రేగొండలో స్కూల్ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో బుధవారం నాడు యువకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు కలిసి ప్రైవేట్ స్కూల్ బస్సులను గ్రామంలోకి రాకుండా అడ్డుకున్నారు. "ప్రైవేట్ స్కూల్స్ వద్దు.. ప్రభుత్వ బడే ముద్దు" అంటూ నినాదాలు చేస్తూ స్కూల్ బస్సులను నిలిపి నిరసన తెలిపారు. గ్రామంలోని విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని విద్యార్థుల తల్లిదండ్రులను వారు కోరారు. వేలకు వేలు ఫీజులు చెల్లించి జేబులు గుల్ల చేసుకోవద్దని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కాదని ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించవద్దని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ ఊకంటి నిర్మల, ప్రైమరీ స్కూల్ చైర్మన్ మచ్చిక వసంత, నాయకులు నిమ్మల విజేందర్, రొంటాల వెంకటస్వామి, జున్నుపాల కుమారస్వామి, అకుతోట తిరుపతి, దేశ్మీ కిరణ్, మచ్చిక శివ శంకర్, గ్రామస్థులు కోడారి సురేష్, ఈర సతీష్, సుంకరి వినయ్, భాషబోయిన ఓదాకర్, లాంచాని శివ, సుంకరి శ్రీధర్, కుక్కల రమేష్, గంగదారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ల్యాప్‌టాప్ తిరిగి అప్పగింత



**సుబేదారి, వరంగల్ వాయిస్:** హంటర్‌రోడ్‌లోని ఓ సెలూన్ షాపులో పోగొట్టుకున్న ల్యాప్‌టాప్‌ను సుబేదారి పోలీసులు బ్యాంకు ఉద్యోగికి తిరిగి అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే, మాచర్ల శ్రీనివాస్ అనే బ్యాంకు ఉద్యోగి సెలూన్ షాపులో కటింగ్ చేయించుకుంటూ తన ల్యాప్‌టాప్ బ్యాగును అక్కడ పెట్టారు. కటింగ్ పూర్తయ్యాక బ్యాగు కనిపించకపోవడంతో, ఆయన సుబేదారి సీఐ రంజిత్ కుమార్కు సమాచారం అందించారు. సీఐ రంజిత్ కుమార్ సూచనల మేరకు హెడ్ కానిస్టేబుల్ సక్రవు, కానిస్టేబుల్ ప్రమోద్లు తనిఖీలు చేపట్టారు. విచారణలో భాగంగా, మరో వ్యక్తి పొరపాటున తన బ్యాగు అనుకొని శ్రీనివాస్ బ్యాగును తీసుకెళ్లినట్లు గుర్తించారు. ఆ వ్యక్తి సహకారంతో మిస్సయిన ల్యాప్‌టాప్ బ్యాగును బ్యాంకు ఉద్యోగి శ్రీనివాస్‌కు పోలీసులు తిరిగి అప్పగించారు.

## 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న దేశవ్యాప్తంగా జరగనున్న పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో సంయుక్త సమావేశం జరిగింది. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి బాబు అధ్యక్షతన ఈ సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి తీవ్ర అన్యాయానికి పాల్పడుతోందని విమర్శించారు. పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ముకాస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తోందన్నారు. దీంతో కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలు పోయి 12 గంటల పని దినాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, దీనికి అనుగుణంగా కార్మికుల జీతభత్యాలు పెరగడం లేదని రమేష్ అన్నారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా అనేక చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడి వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని, వారి జీవనం అస్తవ్యస్తంగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు. దీనికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే కారణమన్నారు. అందుకే, 9న దేశవ్యాపిత సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చాయని గన్నారపు రమేష్ తెలిపారు. ఈ సమ్మెలో కార్మికులు, కర్షకులు, ప్రజలు, రైతులు, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు వేలాదిగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కార్మికులను కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఐఎన్‌టీయూసీ పాశం రవి, ఏఐసీసీటీయూ జిల్లా కార్యదర్శి అక్కన్నపెల్లి యాదగిరి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకోబు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క నిఖార్సైన నాయకురాలు

◆ కావాలనే ఆమెపై ప్రతిపక్షాల కుట్రలు
◆ కాంగ్రెస్ నేత చెన్నోజు సూర్యనారాయణ

**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** మంత్రి సీతక్కపై ప్రతిపక్ష నాయకులు కావాలనే కుట్రలు చేస్తున్నారని వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ మండిపడ్డారు. సీతక్క ప్రజల మనిషి అని, ప్రజా సంక్షేమం కోసం పని చేసే నిఖార్సైన నాయకురాలు అని ఆయన స్పష్టం చేశారు. అలాంటి నాయకురాలు జీవో 49కి మద్దతు ఇచ్చిందని మావోయిస్టు లేఖ విడుదల చేయడం దురదృష్టకరమన్నారు. జీవో 49ని వ్యతిరేకించిన మొదటి వ్యక్తి మంత్రి సీతక్కేనని సూర్యనారాయణ గుర్తు చేశారు. జీవో 49 విడుదల చేయగానే వెంటనే ఎస్టీ ఎమ్మెల్యేలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, జీవో 49కి వ్యతిరేకంగా తీర్మానం చేసిన వ్యక్తి సీతక్క అని ఆయన వివరించారు. నిజానిజాలు తెలియకుండా మావోయిస్టులు కూడా సీతక్కను కలుపుతూ లేఖ రాయడం బాధాకరమన్నారు. బీజేపీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక అడవుల్లోని ఖనిజ సంపదను దోచుకోవడానికి అడ్డుగా ఉన్న మావోయిస్టులను కనికరం లేకుండా కాల్చి చంపుతున్నా ఒక్క పత్రిక కూడా ప్రశ్నించట్లేదని సూర్యనారాయణ ఎత్తిచూపారు. కానీ ములుగు అడవుల్లో ఏదో ఉన్నట్లు కనికట్టు చేసి, రేవంత్ రెడ్డి, సీతక్క కీర్తిని దెబ్బతీసేలా రాయడం నిజంగా సిగ్గుచేటు అని సూర్యనారాయణ అన్నారు. సీతక్క ఎప్పుడూ నిజం వైపే నిలబడుతుందని, అడవి బిడ్డ సీతక్క అడవులను కాపాడుకుంటుందని, అడవి బిడ్డలకు అండగా ఉంటుందని సూర్యనారాయణ స్పష్టం చేశారు.



కమిషన్ల కోసం, ఆస్తుల కోసం అడవిని నాశనం చేసే నాయకురాలు సీతక్క కాదని పునరుద్ఘాటించారు. అలాగే, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మీద కూడా కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలనే కుట్రలు చేస్తున్నారని సూర్యనారాయణ అన్నారు. "నాగన్న" అనే డమ్మీ పేరుతో ప్రతిపక్ష నాయకులు వేసిన వలలో ఎవరూ చిక్కకూడదని హెచ్చరించారు. అసలు ములుగు జిల్లాలో "నాగన్న" అనే పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులే లేరని స్పష్టం చేశారు. కావాలని సీతక్క పేరును బద్నాం చేయడానికి, అశోక్ పేరుతో డమ్మీ లేఖలు ప్రకటిస్తూ శునకానందం పొందుతున్నారని విమర్శించారు. మీడియా సోదరులు, మావోయిస్టు నేతలు గమనించాలని కోరుతూ, సీతక్క అడవులను కాపాడుకునే నాయకురాలే కానీ, అమ్ముకునే నాయకురాలు కాదన్నారు. సీతక్కపై, అశోక్ పై తప్పుడు ప్రచారం చేసే వ్యక్తులు ఎంత పెద్దవారైనప్పటికీ, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సూర్యనారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు విరేష్, మాజీ ఎంపీటీసీ బానోత్ భాస్కర్, పాలంపేట మాజీ ఉపసర్పంచ్ మార్కా జయశంకర్, వెంకటాపూర్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ వసీం మహమ్మద్, పాలంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు జనగాం నాగరాజు, సీనియర్ నాయకులు బండ్ల రాజయ్య, రమేష్, సోనీ, దయ్యం శరత్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై యువత అవగాహన కలిగి ఉండాలి

సీఐ మచ్చ శివకుమార్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సైబర్ జాగృతి దివస్ సందర్భంగా బుధవారం ఎస్ఆర్ జూనియర్ గర్ల్స్ కాలేజీలో సైబర్ క్రైమ్స్, షీ టీమ్స్‌పై హనుమకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ, కళాశాల వద్ద, బస్టాప్‌లో లేదా హాస్టల్ వద్ద ఎవరైనా పోకిరీలు, ఆకతాయిలు ఈవ్‌టీజింగ్ చేస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి తెలపాలని విద్యార్థినులకు సూచించారు. హనుమకొండ బ్లూ కోర్ట్ పోలీసులు, షీ టీమ్స్ పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. అదే విధంగా, ఫ్రాడ్ జాబ్ కాల్స్, వాట్సాప్ లింక్స్, బ్యాంక్ ఓటీపీలు వంటి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపారు.

# మచ్చ కుమారస్వామికి సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని రంగశాయిపేటలో గల మిత్ర పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆర్గనైజర్ మచ్చ కుమారస్వామిని ఘనంగా సన్మానించారు. గత నెల 29న నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు చిగిరి కుమారస్వామి మాట్లాడుతూ, మచ్చ కుమారస్వామి గత పది సంవత్సరాల నుంచి సంఘంలో ఆర్గనైజర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతినెల 11, 12 తేదీలలో క్రమం తప్పకుండా హాజరై సంఘానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాశ్వత సభ్యులు రావుల బాలరాజు, బక్కి వీర సాయి ప్రసాద్, ఆకుతోట రాజకుమార్, బొలిశెట్టి కమలాకర్, పోశాల మల్లికార్జున్ పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులలో అధ్యక్షులు చిగిరి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ఏలుగు సాంబేశం, ఉపాధ్యక్షులు శంకేసి వెంకటేశ్వర్లు, బక్కి శ్రీధర్, సహాయ కార్యదర్శులు బక్కి వేణు, దామరకొండ నిరంజన్, కోశాధికారి రావుల నవీన్, నంద రమేష్, ఆర్గనైజర్లు చాపల నాగరాజ్, కంచ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల విక్రేతపై పీడీ యాక్ట్

● వరంగల్ సీపీ సంచలన నిర్ణయం

**వరంగల్ వాయిస్, మట్టెవాడ :** నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయానికి పాల్పడిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సాయిపేట్‌కు చెందిన నూక రాజేష్ అనే నిందితుడు నకిలీ విత్తనాలు, పురుగు మందులు, అలాగే కాలం తీరిన పురుగు మందులను విక్రయిస్తున్న నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. సీపీ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి, అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు నూక రాజేష్ మరో ఆరుగురు నిందితులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి, కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తున్నాడు. గత నెల ఏప్రిల్ 7న మట్టెవాడ పోలీసులు ఇతడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు రూ. 49 లక్షల 52 వేల విలువైన నకిలీ విత్తనాలు, పురుగు మందులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మరోమారు మే 26వ తేదీన నకిలీ పురుగు మందులు విక్రయిస్తూ ఉండగా మట్టెవాడ పోలీసులు మరోసారి అరెస్ట్ చేసి అతని నుండి రూ. 11 వేల విలువైన నకిలీ పురుగు మందులను స్వాధీనం చేసుకున్నారు. సీపీ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ నిందితుడు గతంలో వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతూ మట్టెవాడ, సుబేదారి, హన్మకొండ, కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు కేసుల్లో అరెస్టయ్యాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో నకిలీ విత్తనాల విక్రయానికి పాల్పడుతున్నట్లు సీపీ తెలిపారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయబడతాయని, ఇదే క్రమంలో నేడు రెండవ పీడీ యాక్ట్‌ను నమోదు చేశారని సీపీ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. అలాగే, ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా పురుగు మందులు విక్రయిస్తే 7799848333 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# అందరికీ ఆదర్శం దొంతుల మోహన్

## మరణానంతరం నేత్రదానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తాను లోకాన్ని వీడినా, మరొకరికి దృష్టిని ప్రసరింపజేసిన ధన్యజీవి దొంతుల మోహన్. వరంగల్ ఓ సిటీ నివాసి అయిన 55 ఏళ్ల దొంతుల మోహన్ మంగళవారం రాత్రి మరణించారు. సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, ఆయన భార్య పద్మప్రియ, కుమార్తెలు మౌనిక, లిఖిత, అల్లుళ్లు అయితా వంశీకృష్ణ, బచ్చు వంశీకృష్ణ తదితరులు దొంతుల మోహన్ నేత్రదానానికి అంగీకరించారు. ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్‌కు చెందిన టెక్నీషియన్ రాజు దొంతుల మోహన్ నేత్రాలను సేకరించారు. దొంతుల మోహన్ తన నేత్రదానంతో బంధుమిత్రులకు, తోటివారికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

# కిషన్ రావు పల్లి – భూపాలపల్లి రోడ్డుకు హద్దుల కేటాయింపు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని కిషన్ రావు పల్లి గ్రామం నుంచి జిల్లా కేంద్రం భూపాలపల్లికి అటవీ మార్గం ద్వారా నిర్మించనున్న రహదారి నిర్మాణానికి బుధవారం అటవీ శాఖ అధికారులు హద్దులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి అప్పల కొండయ్య, భూపాలపల్లి జిల్లా రేంజ్ అధికారి నరేష్, కొయ్యూరు రేంజ్ అధికారి రాజేశ్వర్ రావు, ఆర్ అండ్ బీ ఏఈ అవినాష్, బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, మల్హర్ మండల తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మల్హల్ రావు, రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలం హౌస్ గుజూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండవుల రవి భార్య జ్యోతి అనారోగ్యంతో మరణించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి, పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు, మాజీ సొసైటీ చైర్మన్ ఏడుకొండ రవీందర్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, యూత్ నాయకులు ఎండీ షరీఫ్, దామెర రాజు తో పాటు హౌస్ గుజూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా బీరన్న దేవుని బోనాలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** అత్యంత పవిత్రంగా కొలిచే తమ కులదైవం బీరన్న దేవుని బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. డోలు సప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా దేవుని సన్నిధిలోకి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గొర్రెపోతు బలులను దేవునికి నైవేద్యంగా సమర్పించి, ప్రతి ఒక్కరూ వారి కుటుంబంలో సంతోషంగా ఉండాలని, పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి యువత రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్, అమ్మ రవి, చిట్టి రమేష్, అమ్మరాజు, ముజ్గిరి వేణు, అమ్మ రంజిత్, అన్న అశోక్, అమ్మ శివ పాల్గొన్నారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం

**ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్**



**వరంగల్ వాయిస్, క్రైం :** పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది ఈ డ్యూటీ మీట్‌లో పాల్గొంటున్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలు కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలోనే నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్‌లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం కల్పిస్తాయని తెలిపారు. నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్ తో పాటు జోనల్‌కు చెందిన ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన




**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని ఏకశీల స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, గుట్కా, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, మూఢ నమ్మకాలు, 4జీ టెక్నాలజీ వంటి పలు అంశాలపై దామెర ఎస్సై కొంక అశోక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దామెర ఎస్సై కొంక అశోక్, ఏకశీల స్కూల్ డైరెక్టర్ కొండాల్ రెడ్డి, ప్రిన్సిపల్ గోకుల్, వైస్ ప్రిన్సిపల్ దీపా, దామెర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి వివేక్‌ను కలిసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ, సాంఘిక సేవలలో వివేక్ వెంకటస్వామికి ఉన్న అనుభవం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని ఆమె పేర్కొన్నారు.

# డీసీసీబీ మేనేజర్లతో మార్నేని రవీందర్ రావు సమీక్ష



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన బుధవారం డీసీసీబీ బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ, నిర్దేశించిన లక్ష్యాలన్నింటినీ గడువులోగా సాధించాలని, ప్రతి నెల వారీగా వ్యక్తిగత పనితీరు మెరుగుపడని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓను ఆదేశించారు. సంఘాల ద్వారా ఇచ్చిన రుణాలను కూడా చట్టబద్ధంగా కవర్ చేసి, రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. ఐఆర్‌ఏసీ నిబంధనలకు లోబడి 2025 మార్చి 31 నాటికి నిరర్ధక రుణాలుగా వర్గీకరించబడిన మొండి బకాయిలను రికవరీ చేయాలని మేనేజర్లను ఆదేశించారు. ఎన్‌పీఏ (నిరర్ధక ఆస్తులు) 2 శాతంలోబడి, టర్నోవర్ 2500 కోట్లకు చేరుకునేలా ప్రయత్నం చేయాలని అన్నారు. ప్రతి నెల ఖాతాదారులతో సమావేశాలు నిర్వహిస్తూ వారి సలహాలను తీసుకుంటూ మంచి సేవలు అందించాలని సూచించారు. జాయింట్ లిబిలిటీ గ్రూప్స్ (జేఎల్‌జీ) పెట్టీ ట్రేడర్స్ రుణాలకు ఇచ్చిన ఓటీఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్) స్కీంను అందరు బాకీదారులకు తెలియజేసి, సాధ్యమైనంత వరకు రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తమ బ్యాంకును రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానానికి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తదుపరి జరగబోయే నాబార్డ్ తనిఖీలో కూడా తమ బ్యాంక్ 'ఏ' కేటగిరీ పొందడానికి అందరూ ఆర్‌బీఐ మరియు నాబార్డ్ ఆదేశాలను పాటిస్తూ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం డీసీసీబీ బ్యాంకు ఉద్యోగుల వేతన సవరణ చేసిన సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ బ్యాంకు ఉద్యోగులు చైర్మన్ రవీందర్ రావుకు శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, జీఎం పద్మావతి, డీజీఎం అశోక్, ఏజీఎంలు మధు, గొట్టం స్రవంతి, బోడ రాజు, గంప శ్రవంతి, కృష్ణ మోహన్, డీఆర్ ఓఎస్‌డీ విజయ కుమారి, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.


# వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహానగరంలోని ప్రముఖ వాగ్దేవి విద్యాసంస్థలైన వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో బుధవారం రంగశాయిపేటలోని ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హనుమకొండలోని అజరా హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డా. బి. సత్యకిరణ్ (ఎం.డి, జనరల్ మెడిసిన్) అనుసంధానంతో ఈ శిబిరం కొనసాగింది. వృద్ధాశ్రమ నిర్వాహకులు ఎలగందుల రాజేంద్రప్రసాద్, ఎలగందుల శ్రీనివాస్, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డా. కె. శ్రీనివాస్ రెడ్డి, ఫార్మాడి హెచ్.ఓ.డీ డా. బి.ఎస్. శరవణభవ, డా. పి.గిరిజ, అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు ఎలగందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వృద్ధులకు ఇటువంటి సేవలు అభినందనీయమని, వాగ్దేవి కళాశాల వారు ఇంకా మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ శిబిరంలో 60 మంది వృద్ధులకు ముందుగా మెడికేషన్ హిస్టరీ ఇంటర్వ్యూ నిర్వహించి, డా. బి. సత్యకిరణ్ చేత పరీక్షలు చేయించారు. అనంతరం వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడంతో పాటు, పేషెంట్ కౌన్సిలింగ్ నిర్వహించి, మందుల వాడకం, తీసుకోవలసిన ముఖ్యమైన జాగ్రత్తలను వివరించారు. వైద్య శిబిరం అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు తమ ఇంటి నుండి తీసుకువచ్చిన బియ్యాన్ని వృద్ధాశ్రమానికి అందజేశారు. వృద్ధులకు దుప్పట్లు కూడా పంపిణీ చేశారు. ఈ క్యాంపును విజయవంతంగా నిర్వహించినందుకు గాను కళాశాల సెక్రటరీ డా.చందుపట్ల దేవేందర్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా. సీహెచ్. వాహినీదేవిలు హెచ్.ఓ.డీ డా. బీ.ఎస్. శరవణభవను శాలువాలతో సత్కరించడంతో పాటు పాల్గొన్న ఫార్మాడి, బి.ఫార్మసీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. కె. శ్రీనివాస రెడ్డి (ప్రిన్సిపల్, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ), డా. ఈ. వెంకటేశ్వర్లు (హెచ్.ఓ.డి, ఫార్మకాలజీ), డా. బి.ఎస్. శరవణభవ (హెచ్.ఓ.డి ఫార్మాడి), డా. పి. గిరిజ, డా. ఏ. మకరంద్, డా. సఫియానసీర్, డా. జి. లావణ్య, డా. వి. స్నేహప్రియ, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవాణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ డిమాండ్**



**పరకాల, వరంగల్ వాయిస్:** పరకాల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఏకు శ్రీవాణి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ అన్నారు. పరకాల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీవాణి మరణించి మూడు రోజులు అవుతున్నా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పందించకపోవడం చాలా బాధాకరమని విమర్శించారు. శ్రీవాణి మృతి అనేక అనుమానాలకు దారితీస్తోందని, ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ఆమె చావుకు కారణమైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని, అలాగే శ్రీవాణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నరేష్ డిమాండ్ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఓట్లతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. పరకాల గురుకులంలో ఆత్మహత్య చేసుకున్న శ్రీవాణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పందించాలని మంద నరేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాల గడ్డ పరకాల నుండే కాంగ్రెస్ పార్టీకి విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తామని మంద నరేష్ హెచ్చరించారు. విద్యార్థిని శ్రీవాణి లాంటి సంఘటన మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి

**◆ వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ వాయిస్, క్రైం :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ (సీపీ) సన్ ప్రీత్ సింగ్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీకి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. సీపీ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్‌తో పాటు కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి, కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది శాఖాపరమైన 0సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. సీపీ మాట్లాడుతూ "ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే... ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ పాల్గొన్నారు.

# నటనను వదిలేశానంటూ రూమర్లు



## అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్

తెలుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.

# విశ్వంభర గ్రాఫిక్స్ హాలీవుడ్‌కు అప్పగింత

తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.




## వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ


యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడు ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ప్లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బిగ్గెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.

# రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి



## నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం

బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్–ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు.





# ఉగ్రా మాతగా అమ్మవారు

- ఏడో రోజుకు చేరిన శాకంబరి ఉత్సవాలు
- పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంబరీ నవరాత్ర మహోత్సవములు బుధవారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి 'ఉగ్రా మాత' నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని 'శివదూతీమాత' గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఏ తిథికి ఏ దేవత అధిదేవతో ఆ దేవతను ఆరాధించడం వల్ల ఆ రోజంతా శుభప్రదమౌతుందని జ్యోతిశ్శాస్త్రం చెప్పడం వల్ల భక్తులందరికీ ఈ రోజు శుభప్రదం కావాలని ఆలయంలో అర్చకులు ముందుగా సూర్యోపాసన చేశారు. దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి సప్తమి తిథికి అధిదేవత ఉగ్రామాత, ఈమెను ఉగ్రతారా అని కూడా అంటారు. ఈమెయే శ్రీరాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయి. ఈమెను ఉపాసించిన వారికి సామ్రాజ్యైశ్వర్యము, శత్రువిజయము, కలుగుతాయి. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి సప్తమికి అధిదేవత శివదూతి అమ్మవారు. అమ్మవారి జ్ఞానశక్తిని శివదూతిమాతగా అలంకరించి ఆరాధించారు. అమ్మవారు రాక్షసులను పాతాళానికి వెళ్ళిపోయి జీవించమని తనమాటగా చెప్పమని శంకరుని శుంభాసురుని దగ్గరికి దూతగా పంపుతుంది. అప్పటి నుంచి అమ్మవారిని శివదూతిగా శాస్త్రాలు కీర్తించాయి. శివదూతి అమ్మవారిని సేవించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారాలన్నీ చక్కబడతాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు వర్షం కురుస్తున్నాకూడా భక్తులు దేవాలయమునకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దేవాలయమును సందర్శించిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, ఆలయ ఈఓ శేషుభారతి తదితరులు పర్యవేక్షించారు.



# నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు

- మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ వాయిస్, పైడిపల్లి :** నగరంలోని కాలనీల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. బుధవారం బల్దియా పరిధి 3వ డివిజన్ పైడిపల్లి, కొత్తగూడెంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో వర్షపు నీరు తమ ఇళ్లలోకి చేరుతుందని స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన ఎమ్మెల్యే మేయర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను షిభారాణి, అనిల్ కుమార్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ సంతోష్ బాబు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సందర్శనలు.. తనిఖీలు

- హల్చల్ చేస్తున్న వరంగల్ కలెక్టర్ సత్య శారద
- పీహెచ్ సీ, ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నెక్కొండ మండలంలోని సాయిరెడ్డిపల్లి, రెడ్లవాడ గ్రామాలను బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని, అంగన్వాడి కేంద్రాన్ని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ నాణ్యతను మేస్త్రిలతో మాట్లాడి తెలుసుకున్నారు. నాణ్యత పరిమాణాన్ని పాటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మేస్త్రీలకు సూచించారు. 600 స్క్వర్ ఫీట్లలోపే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని, దశలవారీగా పరిశీలిస్తూ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇండ్ల నోడల్ ఆఫీసర్, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతిలను ఆదేశించారు. సాయిరెడ్డి పల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహారం, ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా పలు సూచనలు చేశారు. ఎత్తుకు తగిన బరువు ఉండేలా పౌష్టిక ఆహారాన్ని అందించాలని, హాజరు శాతాన్ని పెంచేలా చూడాలని అంగన్వాడి టీచర్లను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రం నిర్వహణపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐఎఫ్ పీ ప్యానెల్ (ఇంటర్నెట్ ఫ్లాట్ ప్యానెల్) లో బోధన ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా టెక్నికల్ ఈక్విప్మెంట్ తో పాటు ఏఐ బోధనలు అందించడం జరుగుతున్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేయాలన్నారు. అనంతరం రెడ్ల వాడ జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. మెనూ ప్రకారంగా భోజనం లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రెడ్లవాడ ప్రభుత్వ పల్లె దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ మందుల నిల్వ, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్స గురించి స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ రెడ్లవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాన్ని సందర్శించి పీఏసీఎస్ ద్వారా రైతులకు ప్రస్తుత వానాకాలం సీజన్ కు సంబంధించి సరఫరా జరుగుచున్న యూరియా అమ్మకాలు, నిల్వలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, హౌసింగ్ పీడీ గణపతి, నెక్కొండ



# మేడారం తేదీలు ఖరారు

- జనవరి 28 నుంచి 31వరకు జాతర

**వరంగల్ వాయిస్, ములుగు :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహా జాతర తేదీలను పూజారుల సంఘం ప్రకటించింది. బుధవారం మేడారం పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు అధ్యక్షతన సమావేశమైన పూజారులు వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31వరకు జాతర నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 29న సాయంత్రం చిలకల గుట్ట నుంచి సమ్మక్క తల్లి గద్దెలకు చేరుకుంటుంది. 30న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని, 31న అమ్మవార్ల వనప్రవేశం ఉంటుందని ప్రకటించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com